పోలింగ్ బూత్‌లను పరిశీలించిన డీసీపీ

పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న సీతారాం

జనగామ చౌరస్తా, మే 21 : వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి ఈ నెల 27న ఉప ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం మంగళవారం పరిశీలించారు. ప్రెస్టన్ స్కూల్, ధర్మకంచ జడ్పీహెచ్ఎస్, యూపీఎస్ కొత్తబస్తీ పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లను తెలుసుకున్నారు. అనంతరం సీతా రాం మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్‌ను అమలు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఎన్నికల విధులు అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ ఎల్ రఘుపతిరెడ్డి, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం..

బండ్లగూడెంలో ఉత్సవ కమిటీ ఏర్పాట్లు

ఆలయంలో ఉత్సవమూర్తులు

లింగాలఘనపురం, మే 21 : లింగాలఘనపురం- బండ్లగూడెం గ్రామాల మధ్యనున్న బండగుట్టపై వెలిసిన లక్ష్మీనరసింహస్వామి కల్యాణం బుధవారం ఘనంగా జరుగ నుంది. వేడుకలు నిర్వహిం చేందుకు ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఈ ఆలయం దేశ్‌ముఖ్ లింగాల వెంకటరంగారెడ్డి హయంలో ఆల యం ఆదరణకు నోచుకుంది. అనం తరం ఏటా వైశాఖశుద్ధ చతుర్దశి స్వాతి నక్షత్రయుక్త శుభలగ్నంలో స్వామి వారం కల్యాణం నిర్వహించేవారు. ఈ నేపథ్యంలో లింగాల దీపక్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాటం విజయకుమారస్వామి, సాదం విజయమనోహర్, ఉత్సవకమిటీ ప్రధాన బాధ్యులు వంచ మహేశ్వర్‌రెడ్డి అధ్యర్యంలో స్వామివారి కల్యాణం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వేడుకలకు లింగాలఘనపురం, బండ్లగూడెం, కొత్తపెల్లి, గుమ్మడవెల్లి, నాగారం గ్రామాల నుంచి భక్తులు హాజరుకానున్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని ఆందోళన

పురుగుల మందు డబ్బాతో తహసీల్ ఎదుట వ్యక్తి నిరసన

తహసిల్ ఆఫీస్ ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న రాజ్‌కుమార్

చిల్పూరు, మే 21 : అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి న్యాయం చేయాలని, లేకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని ఓ వ్యక్తి తహసీల్దార్ ఆఫీసు ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన నిర్వహించిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన బోళ్ల రాజ్‌కుమార్, స్వప్న దంపతులు. గతంలోనే స్వప్న పేరున 1.24 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేశారు. కొంతకాలం క్రితం రాజ్‌కుమార్, స్వప్న మధ్య గొడవలు జరగడంతో వీరు వేర్వేరుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో రాజ్‌కుమార్‌కు తెలియకుండా ఇటీవల హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాంపూర్‌కు చెందిన తొట్టె సతీశ్‌కు ఆక్రమంగా భూమిని రిజిస్ట్రేషన్ చేశారని రాజ్‌కుమార్ ఆరోపించారు. తన భార్య పేరున ఉన్న భూమిని బ్యాంకులో పెట్టి రుణం తీసుకున్నాని తెలిపారు. తనకు తెలియకుండా సతీశ్‌కు భూమిని రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. దీనిని వెంటనే రద్దు చేయకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని చెప్పడంతో అక్కడున్న వారు అడ్డుకున్నారు. దీనిపై తహసీల్దార్ సరస్వతి స్పందిస్తూ రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రాజ్‌కుమార్ ఆందోళన విరమించారు. స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్, ఏఎస్సై జయకుమార్, కానిస్టేబుల్ వీరన్న ఆందోళన కారులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి మాట్లాడారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ అయిన పెద్ది సంతోష్‌కుమార్, తండ్రి: కీ.శే.లు పెద్ది నాగేశ్వరావు, వృత్తి: వ్యాపారం, వయస్సు: 49 సం॥లు, నివాసం: ఇ.నెం. 12-7-59, ఎన్.వి.ఎన్. రోడ్, వరంగల్ డిస్ట్రిక్ట్ గారు శ్రీ మార్త కిశోర్‌కుమార్, తండ్రి: సాంబయ్య, వృత్తి: వ్యాపారం, వయస్సు: 36 సం॥లు, నివాసం: ఇ.నెం. 10-35, రాఘవపట్నం, వరంగల్ గారికి వరంగల్ పట్టణములోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏనుమాములలో గల సర్వే నెం. 79/B1 మరియు 79/B2 లో 1524.00 చ.గ.లు గల భాళీ స్థలము కలదు. ఇట్టిభూమిని నా క్లయింట్ పెద్దిసంతోష్‌కుమార్, తండ్రి: కీ.శే.లు పెద్ది నాగేశ్వర్ రావు, వృత్తి: వ్యాపారం, వయస్సు: 49 సం॥లు, నివాసం: ఇ.నెం. 12-7-59, ఎన్.వి.ఎన్. రోడ్డు, వరంగల్ డిస్ట్రిక్ట్ గారు విక్రయ దస్తావేజు ఏర్పరుకోనెనది. కావున పైన తెలుపబడినటువంటి ఆస్తిని ఎవరికైన ఎలాంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నచో ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు ఏడు (7) రోజులలోగా తెలుపగలరు. ఎలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు రానిచో నా క్లయింట్ తన పేరు మీద కానీ వారి నామినీ పేరు మీద కానీ రిజిస్ట్రేషన్ చేసుకొనగలరు. తరువాత మచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

పైర్యూలు ఆస్తి: వరంగల్ పట్టణములోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏనుమాములలో గల సర్వే నెం. 79/B1 మరియు 79/B2 లో 1524.00 చ.గ.లు గల భాళీ స్థలము ఈ క్రింది దిగువ తెలిపిన హద్దులలో ఉన్నది. తూర్పు: 15 ఫీట్ల బండ్ల బాట, పడమర: ఎన్. కొండయ్య గారి భాళీ స్థలము, ఉత్తరం: కోరె సమ్మయ్య మరియు గట్టుకారి రాజేందర్ గార్ల భాళీ స్థలము, దక్షిణం: కానుగంటి భాస్కర్ గారి భాళీ స్థలము.

తేది. 21-05-2024

ఇట్లు: **కొమురవెల్లి కాశీనాథ్** అడ్వకేట్, ఇ.నెం. 12-7-40, రామన్నపేట, వరంగల్.
Cell: 9885243704

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

రఘునాథపల్లిలో మాట్లాడుతున్న సుంకె రవిశంకర్

పట్టభద్రులు రాకేశ్‌రెడ్డికి పట్టం కట్టాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యేలు రాజయ్య, రవిశంకర్

లింగాలఘనపురం, మే 21 : పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డికి పట్టం కట్టాలని, కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని స్టేషన్‌ఘన్‌పూర్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో మాజీ ఉపసర్పంచ్ కేమిడి కవితావెంకటేశ్ నివాసంలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమావేశంలో వారు మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని నెరవేర్చకుండా ప్రజలను మభ్యపెడుతున్నదన్నారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే రాజయ్య వివరించారు. కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండుగలా మారిందని, రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలయ్యాయని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతు సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారని ఆయన విమర్శించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మండలంలో 1667 మంది పట్టభద్రులు ఉన్నారని, వీరికోసం రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఈ సమావేశంలోఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, బీఆర్ఎస్ నాయకులు ఏదునూరి వీరన్న, కేమిడి యాదగిరి, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, గాదెపాక విష్ణు, బూత్ ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ కో-ఆర్డినేటర్ సుంకె రవిశంకర్, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగిన పట్టభద్రుల సమావేశానికి పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేశ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేలు రవిశంకర్, తాటికొండ రాజయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యానికితోడు రైతుబంధు, రైతు బీమా పథకాల అమలులో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. కారు గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి అధికార దాహంతో కాంగ్రెస్‌లో చేరినందున గుణపాఠం చెప్పాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు గూడ కిరణ్‌కుమార్, శాగ నాగరాజు, కొడిదేటి శంకర్, మడ్లపల్లి సునీత, తిప్పారపు రమ్మ, రమాదేవి పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ నర్సయ్య

పాలకుర్తి, మే 21: రైతులకు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలని, లేకుంటే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన ఫర్టిలైజర్‌షాపు యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అందించాల్సిన విత్తనాలు సరైనవి ఉండాలన్నారు. స్టాక్ రిజిస్టర్‌ను మెయింటెన్ చేయాలని, ఏవోల ఆదేశాలు పాటిస్తూ నిబంధనల ప్రకారం విక్రయించాలని ఆయన కోరారు. నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, మండలాల ఎస్సైలు సాయిప్రసన్నకుమార్, చెన్నకేశవులు, శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రధానిగా రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

రాజీవ్‌గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యశస్వినిరెడ్డి

పాలకుర్తి రూరల్, మే 21: భారత దేశానికి దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అందించిన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి, రాజారామ్మోహన్ రెడ్డి దంపతులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ప్రధానిగా రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్, మండల అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, నాయకులు చిలువేరు కృష్ణమూర్తి, భూమ రంగయ్య, జలగం కుమార్, మాదాస్ హరీశ్, బండిపెల్లి మణెమ్మ, బైకాని ఐలేశ్, పోగు శ్రీనివాస్, గాడెపాక ఎల్లయ్య, ఎండీ సలీం, అనుముల మహేందర్, గోనె మహేందర్, ముత్తినేని కర్ణాకర్, ఎడవెల్లి సోంమల్లయ్య పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : మాజీ ప్రధాని, దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, డీసీసీ జిల్లా కార్యదర్శి భూక్య జయరాంనాయక్, మండల అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య, చెవుల పరశురాములు, పరీదుల యాదయ్య, భూపతి, శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, భాగ్యలక్ష్మీ, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

నలుగురికి తీవ్రగాయాలు

కాజీపేట, మే 21: నిట్ సమీపంలోని జిమ్ సెంటర్‌కు చెందిన బోర్డు తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ ఏర్పడి యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం జరిగింది. స్థానికులు, 108 సిబ్బంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిట్ సమీపంలోని పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న బ్లూ ఫిట్‌నెస్ జిమ్ సెంటర్‌లో దర్గా కాజీపేటకు చెందిన విజయ్(28) అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల గాలి దుమారానికి జిమ్ సెంటర్‌కు చెందిన ఐరన్ బోర్డు ఊడిపోయింది. దాన్ని తొలగించేందుకు విజయ్ జిమ్‌కు ట్రైనింగ్‌కు వచ్చిన రాము, విష్ణు, సందీప్‌తో వాచ్‌మెన్‌తో కలిసి ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు జారి అక్కడే ఉన్న 11కేవీ హైటెన్షన్ వైర్లుకు తాకింది. దీంతో అందరికీ విద్యుత్ షాక్ కొట్టింది. విజయ్ అక్కడికక్కడే మృతిచెందాడు. మిగతా నలుగురు తీవ్రగాయాల పాలయ్యారు. స్థానికులు సమాచారంతో 108 సిబ్బంది వచ్చి నలుగురిని చికిత్స కోసం ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతున్నారు. విజయ్ మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు.

రైతులను దగా చేసిన

కాంగ్రెస్ సర్కారు

కొడకండ్ల మార్కెట్ చైర్మన్ పేరం రాము

మాట్లాడుతున్న రాము

కొడకండ్ల, మే 21 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు రైతులను దగా చేసిందని కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పేరం రాము అన్నారు. ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడేమో సన్న వడ్లకు మాత్రమే అమలు చేస్తామనని కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం మోసపూరితమన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రాము మాట్లాడారు. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించడంతో రైతులు అయోమయంలో పడ్డారని వివరించారు. తెలంగాణలో 90 శాతం మంది రైతులు దొడ్డు వడ్లు సాగు చేస్తారని తెలిపారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల రైతులకు అన్యాయం జరుగుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దొడ్డు వడ్లకు సైతం రూ.500 బోనస్ ఇవ్వాలని, లేకుంటే రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా రైతులు ఆందోళన చేస్తారని స్పష్టం చేశారు.

ఆర్థిక సాయం అందిస్తున్న రాజు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

చిల్పూరు, మే 21 : మండల కేంద్రంలోని గోవిందు ఉప్పలమ్మ, ఆకుల సురేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలను మంగళవారం కాంగ్రెస్ నాయకుడు మాలోత్ రాజు పరామర్శించారు. ఉప్పలమ్మ, సురేశ్ చిత్రపటాల వద్ద నివాళులర్పించి ఆయా కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సురేశ్, చిల్పూరు గ్రామ అధ్యక్షుడు కోల్ల రమేశ్, ఆలయ కమిటీ చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, నాయకులు తొట్టి సునిల్, లవన్‌కుమార్, గంగుల రవీందర్‌రెడ్డి, పరమేశ్వర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తి చేయాలి

- జిల్లాలో విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అధికారులు చూడాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి

తొర్రూరు(జే)లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేకాధికారి గోపి, కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా, వివిధ శాఖల అధికారులు

పాలకుర్తి రూరల్, మే 21: రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్, జిల్లా ప్రత్యేకాధికారి గోపి ఆదేశించారు. మంగళవారం మండలంలోని తొర్రూరు(జే)లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యంలో తేమ శాతం, కొనుగోళ్ల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం గోపి మాట్లాడుతూ ధాన్యం బస్తాలను వెంటనే లారీల్లోకి లోడ్ చేసి మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో ఆలస్యం కాకుండా జమ చేస్తున్నామన్నారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు రైతులకు క్షేత్రస్థాయిలో విత్తనాలపై అవగాహన కల్పించాలన్నారు. విత్తన డీలర్లు, షాపులపై వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసుల పర్యవేక్షణ ఉండాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలను తీసుకోవాలని ఆయన కోరారు. విత్తన డీలర్లు మూడు రిజిస్టర్లను నిర్వహించాలని, నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డీఏవో వినోద్‌కుమార్, డీఎస్‌వో మేఘావత్ రోజారాణి, డీసీవో రాజేందర్‌రెడ్డి, ఆర్డీవో ధరంసోత్ వెంకన్న, సివిల్ సప్లై డీఎం ప్రసాద్, తహసీల్దార్ వెంకటేశం, ఏడీఏ పరశురామ్, డీటీలు దేవా, శ్రీనివాస్, ఏఈవోలు సంధ్య, ముత్తినేని వెంకటేశ్, సొసైటీ కార్యదర్శి రణధీర్ ఉన్నారు.

పంటల సాగుపై అవగాహన కల్పించాలి

జనగామ రూరల్ : పంటల సాగు, విత్తనాల కొనుగోలుపై రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్, జిల్లా ప్రత్యేక అధికారి బీ గోపి కోరారు. మంగళవారం మండలంలోని గానుగుపహాడ్‌లోని రైతు వేదికలో రైతునేస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరయ్యారు. గోపి మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటికప్పుడు విత్తనాల సేకరణ, ఎరువుల విక్రయాలను సంబంధిత అధికారులు పరిశీలించాలని కోరారు. దళారులు విడి విత్తనాలను విక్రయిస్తారని, వీటిని ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయొద్దని రైతులకు సూచించారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు, ఎరువులపై రైతులకు షార్ట్ ఫిల్మ్ ద్వారా అవగాహన కల్పించాలన్నారు. రైతు వేదికల్లో పోస్టర్లు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. షాపుల్లో కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువుల రశీదులను రైతులు భద్రపరుచుకోవాలన్నారు. ఎరువుల షాపుల యజమానులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉల్లోజు వినోద్‌కుమార్, డీఎస్‌వో రోజారాణి, ఏవో కరుణాకర్ ఏఈవో సౌమ్య పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మే 21 : ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 7.0 జీపీఏ నుంచి 10 జీపీఏ సాధించిన జిల్లాలోని బీసీ, ఈబీసీ విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ కోర్సులో ఉచితంగా ప్రవేశం కల్పించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి బీ రవీందర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అర్హులైన విద్యార్థులు ఈ నెల 30వ తేదీలోపు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ tgepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పేద విద్యార్థులు మాత్రమే కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం పొందడానికి అర్హులని ఆయన సూచించారు.

రాజిరెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

దేవరుప్పుల, మే 21: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోలి కృష్ణారెడ్డి తండ్రి రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబాన్ని సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి పరామర్శించారు. ఆమె వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుమలు నాగరాజు, నాయకులు తోటకూరి పాండుకృష్ణ, బోనగిరి యాకస్వామి, దామెర అనిల్‌కుమార్, తోటకూరి వెంకన్న, పూర్ణచందర్, సోషల్ మీడియా ప్రతినిధి మాసంపల్లి సాత్విక్ ఉన్నారు

జఫర్‌గఢ్ మహిళలకు గోల్డ్‌మెడల్స్

గోల్డ్ మెడల్ అందుకుంటున్న దాంశెట్టి శ్రావ్య

జఫర్‌గఢ్, మే 21: భగవద్గీతలోని 18 అధ్యాయాల శ్లోకాల పఠన పోటీల్లో మండల కేంద్రానికి ఇద్దరు మహిళలకు గెల్డ్‌మెడల్స్ లభించాయి. కర్ణాటక రాష్ట్రం మైసూరులోని గణపతి సచ్చిదానందస్వామి దత్తపీఠం ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ ఆన్‌లైన్ పోటీలను ఇటీవల నిర్వహించారు. జఫర్‌గఢ్‌కు చెందిన దాంశెట్టి శ్రావ్య, అంచూరి కమల భగవద్గీతలోని శ్లోకాలను పఠించడంతో వారికి బంగారు పథకాలను ప్రకటించారు. ఈ నేపథ్యంలో వీరికి గణపతి సచ్చిదానందస్వామి గోల్డ్ మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా శ్రావ్య, కమలను ఆర్యవైశ్య సంఘం సభ్యులు, గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించారు.

ఆలయ పుజారికి మైక్ సెట్ అందిస్తున్న నాయకులు

ఆలయానికి మైక్ సెట్ అందజేత

నర్మెట, మే 21: మండలంలోని వెల్దండ అంజనేయస్వామి దేవాలయానికి ఇదే గ్రామానికి చెందిన పిట్టల నగేశ్ తండ్రి విష్ణుమూర్తి జ్ఞాపకార్థం మంగళవారం మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ మేరకు ఆలయ పూజారి శ్రీధర్‌కు మాజీ సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డితో కలిసి ఆయన అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాత్మికతకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి, పిట్టల నరేశ్, పాము దామోదర్, బుషి కర్ణాకర్‌రెడ్డి, కాసర్ల రాజు, మంద వాసురెడ్డి పాల్గొన్నారు.

సీజ్ చేసిన ట్రాక్టర్‌ను చూపుతున్న పోలీసులు

అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

రఘునాథపల్లి, మే 21: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు సీజ్ చేశారు. వివరాల్